01ATP28_01ATP28.qxd 28-12-2022 PM 10:55 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 29 డిసెంబర్ 2022 పేజీలు : 04

రాబోవు ఎన్నికలకు సంసిద్ధులు కండి

- సచివాలయ కన్వీనర్లు,గృహసారథుల ఐక్యతా,కృషితో ప్రభుత్వం ఏర్పాటుకు కృషిచేద్దాం -మంత్రి ఉషాశ్రీచరణ్

కార్యకర్తల సభలో మాట్లాడుతున్న మంత్రి శ్రీమతి ఉషాశ్రీచరణ్

కుందుర్పి,డిసెంబర్, 28,ప్రభాతవార్త : వైయస్ఆర్సిపిలో విప్లవాత్మక మార్పుదిశగా,రాబోవు ఎన్నికలలో పార్టీ జెండా రెపరెపలాడాని 175 సా నాలు దక్కించుకొని ప్రభుత్వం ఏర్పాటు దిశగా, పార్టీప్రచారం సులభతరంగా వుండాలని ప్రతి సచివాలయానికి ముగ్గురు కన్వీనరులు గృహసారథులకు జగనన్న శ్రీకారం చుట్టారని,ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రభుత్వాన్ని విజయబాటవైపు నడిపించాలని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖా మంత్రి శ్రీమతి ఉషాశ్రీచరణ్ పేర్కొన్నారు. ఈ సమావేశానికి మంత్రి శ్రీమతి ఉషాశ్రీచరణ్, పరిశీలకులుగా యంఅర్సి రెడ్డి హాజరుకావడంజరిగింది సమావేశానకి సర్పంచ్ మారుతేశ్వరిరామూర్తి జెడ్పిపిటిసి బి రాధాస్వామి వైస్ యంపిపి బిజి సోమనాథ్ సింగల్ విండో అధ్యక్షులు ఏఅర్ వన్నూర్‌రెడ్డి అర్‌బికే అధ్యక్షులు క్రిష్ణారెడ్డి గ్రామ సర్పంచులు వేదికపై అహ్వానితులు కావడం జరిగింది మంత్రి మాట్లాడుతూ కార్యకర్తలు రాబోవు ఎన్నికలకు కార్యకర్తలు సంసిద్ధులు కావాలని సచివాలయానికి ముగ్గురు కన్వీనర్లు గృహసారతులు సంక్షేమ పథకాలపై అవగాహన కల్గి కుటుంబాలకు వివరించాలన్నారు. జనవరి 3వతేది నుండి 25వ తేదీవరకు ప్రతి పంచా యితిలో గంట, కార్యకర్తలతో మట్లాడడం జరగుతుంది అన్నారు ఈ సారి ఎన్నికలలో 50వేలు మెజారిటీతో గెలిపిం చాలని పేర్కొన్నారు ప్రతి పక్షానికి దీటుగా ప్రెస్ మీట్ ఏర్పాటు చెయ్యాలని పేర్కొన్నారు పార్టీపరిశీలకు లుగా విచ్చేసిన యంఅర్సి రెడ్డి మాట్లాడుతూ నియోజ కవర్గంలో మంత్రిఉషాశ్రీచరణ్‌కు అనకూల వాతావరణం వుందని కార్యకర్త లలో మంచి స్పందన వుంది అన్నారు రాష్ట్రంలో పాజిటీవ్‌గా మూడవస్థా నంలో వుంది అన్నారు నియోజకవర్గంలో బలమైన నాయకత్వం సంపాదిం చు కొన్నారని పేర్కొన్నారు ఈకార్యక్రమానికి సర్పంచులు యంపిటీసీలు సీనియర్ నాయకులు గ్రామ వాలెంటీర్లు కార్య కర్తలు పాల్గొన్నారు.

గ్లోబల్ ప్రచారాలను తిప్పి కొడదాం

- సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం
- కరోనాలో వాలెంటీర్లు చేసిన సేవలు మరువలేనివి
- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, డిసెంబర్ 28 ప్రభాతవార్త రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనపై ప్రతిపక్షాలు చేస్తున్న గ్లోబల్ ప్రచారాలను తిప్పి కొడదామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలో నూతనంగానియమితులైన సచివాలయ కన్వీనర్లు, వాలెంటీర్లతో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు వెంకటరెడ్డి యాదవ్, జడ్పి చైర్మన్‌బోయ గిరిజమ్మ, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, నగర మేయర్ వసీం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడున్నరేళ్ల పాలనలోనే ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రజల గుమ్మం వద్దకే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశం వాలెంటీర్లకు దక్కిందని పేర్కొన్నారు. కరోనా విపత్తులో ప్రజలంతా ఇళ్లకే పరిమితమైతే.. ప్రజలకు వాలెంటీర్లు చేసిన సేవలు మరువలేనివన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పాలనను అందిస్తుంటే ఓర్వలేని ప్రతిపక్షాలు విష ప్రచారం చేస్తున్నాయని వాటిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మీపైన ఉందన్నారు. ఒకపక్క సంక్షేమ పథకాలతో రాష్ట్రం దివాలా తీస్తోందని ప్రచారం చేస్తున్న టీడీపీ నేతలు మరో పక్క అధికారంలోకి వస్తే ఇంతకంటే మెరుగ్గా సంక్షేమ పథకాలు అమలు చేస్తాని చెప్పుకుంటున్నాయన్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు నాడు తన పాలనలో ఏ ఒక్క శాశ్వత పథకాన్ని కానీ, శాశ్వత కార్యక్రమాన్ని కూడా చేయలేక పోయారని విమర్శించారు. మరోవైపు అర్బన్ నియోజకవర్గ పరనిధిలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేస్తుంటే అభివృద్ధిపై కుయుక్తులతో అసత్య ప్రచారాన్ని టీడీపీ నేతలు చేస్తున్నారని, వారెన్ని చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి జగనన్న సైనికులు తీసుకెళ్లే బాధ్యతపై మీపై ఉందన్నారు. నూతనంగా సచివాలయ పరిధిలో కన్వీనర్లతోపాటు గృహ సారధులు నియమితులవుతున్నారని, ప్రస్తుతం ఉన్న వాలెంటీర్లతో మీరంతా సమన్వయంతో పనిచేసి మరోమారు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు నేతలు నూతన కన్వీనర్లకు దిశ నిర్దేశం చేశారు. కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య,కొగటం విజయభాస్కర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ ఓబిరెడ్డి, అహుడాచైర్మన్ మహాలక్షిమశ్రీనివాస్, మాజీ మేయర్ రాగే పరుశురామ్, బిసి నేత బిసి రమేష్‌గౌడ్‌తోపాటు పలువురు కార్పోరేటర్లు, వైసీపీ నేతలు పాల్గొన్నారు.

మెరుగైన సేవలను ప్రజలకు అందించే దిశగా వాలంటీర్లు కన్వీనర్లు పనిచేయాలి

- సంయుక్త సమావేశంలో స్పష్టం చేసిన ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

కదిరి, డిసెంబర్ 28, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు సచివాలయ కన్వీనర్లుగా ముగ్గురు వ్యక్తులను నియమించడం జరిగిందని, వీరిని వాలంటీర్లకు అనుసంధానం చేసి ఒకరికిఒకరు సమన్వయంతో జగనన్న చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంలో కదిరి మున్సిపల్ పరిధిలోని మైనార్టీ పంక్షన్ హాల్‌ల్లో బుధవారం వాలంటీర్లకు, నూతన సచివాలయ కన్వీనర్లకు సంయుక్త సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యేతో పాటు కదిరి నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర జానపద కళల అకాడమీ చైర్మెన్ కొండవీటి నాగభూషణం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగనన్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు మరింత మెరుగ్గా అందించే దిశగా కన్వీనర్లు వాలంటీర్లు పనిచేయాల న్నారు. ఈ వ్యవస్థల ద్వారా నాలుగు లక్షల మంది పైచిలుకు నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి కల్పించిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఎంపిక చేసి వారి ధరికి లబ్ధి చేకూరే విధంగా తమ ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చెప్పిన హామీలను ప్రజలకు చేరువ చేయడానికి వాలంటీర్ల ప్రాముఖ్యత చాలా కీలకంగా మారిందన్నారు. ప్రతి కుటుంబం యొక్క సమాచారాన్ని సేకరించి ఎవరు ఎ పథకానికి అర్హత కలిగి ఉన్నారో తక్షణమే చెప్పగలిగిన సత్తా వాలంటీర్లకే ఉందన్నారు. ఈ వ్యవస్థను మరింత బలపరుస్తూ మరో కొత్త వ్యవస్థ అయిన సచివాలయ కన్వీనర్ వ్యవస్థను ముఖ్యమంత్రి తీసుకువచ్చాడని వీరిరువురు సమన్వయంతో పనిచేయాల్సి ఉందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒకరూ సైనికునిల్లా పనిచేసి ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్ సారధ్యంలో పనిచేసేలా కృషి చేయాలన్నారు. కదిరి నియోజకవర్గ పరిశీలకు కొండవీటి నాగభూషణం మాట్లాడుతూ వచ్చే జనవరి మాసంలో సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహ సారధులతో మరో సమావేశం నిర్వహించి జగనన్న దిశా నిరేద్ధాశలు చర్చించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్, వైస్ చైర్మెన్‌లు, కో ఆప్షన్ సభ్యులు, వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

సమావేశానికి హాజరైన వాలంటీర్లు, వైసిపి శ్రేణులు

గృహ సారథులు, సచివాలయం కన్వీనర్‌లు ప్రజా సంక్షేమానికి పనిచేయాలి

- గ్రామ వార్డు సచివాలయం కన్వీనర్ల ఎంపిక సమావేశంలో ఎమ్మెల్యే మాలగుండ్ల

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాలగుండ్ల

గోరంట్ల, డిసెంబర్ 28 ప్రభాతవార్త గృహ సారథులు, సచివాలయం కన్వీనర్లు ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా 2024 ఎన్నికల్లో 175 స్థానాల్లో వైసిపి పార్టీ అత్యధిక స్థానాలు కైవశం చేసుకోవడానికి కీలకంగా పనిచేయాలని పెనుకొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్‌నారాయణ పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్ఎల్ఎన్ ఫంక్షన్‌హాల్‌లో బుధవారం మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించి కన్వీనర్ల ఎంపికపై గ్రామ మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించి కన్వీనర్ల ఎంపిక గ్రామ సచివాలయం ఉద్యోగులు వాలంటీర్లు అధికారులు ప్రజాప్రతినిధులతో సమావేశాన్న నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వాలంటీర్లు వారధులుగా వ్యవహరిస్తే పార్టీకి ప్రజలకు మధ్య సచివాలయాల కన్వీనర్లు వారధుల్లా వుంటారన్నారు. ఈ రోజు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయంటే అది వైసిపి అధికారంలో వుండడంవల్లే సాధ్యమైందన్నారు. ఇదే విషయాన్ని వాలంటీర్లతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి సచివాలయం కన్వీనర్లు వివరించాలని త్వరలోనే గృహ సారథుల నియామకం చేపట్టనున్నట్లు వాలంటీర్లు విధులో జోక్యంచేసుకోకుండా పార్టీ పటిష్టం చేయాలన్నారు. ప్రస్తుతం ఫించన్ల విషయంలో రీ వెరిఫికేషన్ మాత్రమే జరుగుతోందని అర్హత వున్న ఏ ఒక్కరికి ఫించన్ కూడా తొలగించే ప్రసక్తేలేదని జనవరిలో గతంలో కంటే ఎక్కువగానే ఫించన్లు అందుతాయని వాస్తవాలను ప్రజలకు తెలియాల్సిన బాధ్యత అందరిపైవుందని ప్రతి ఒక్కరు ప్రజా సంక్షేమం, పార్టీ కోసం కష్టపడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రఘునాథగుప్తా, ఎంపిపి ప్రమీలమూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప, పట్టణ కన్వీనర్ ధనుంజయరెడ్డి, జిల్లా సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, జెడ్పి కో ఆప్షన్ మెంబర్ డాక్టర్ బాష, మండల కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్‌జబ్బార్, అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ఆర్.వెంకటరెడ్డి, సర్పంచు సరోజానాగేనాయక్, నర్సిరెడ్డి, అశ్వర్థరెడ్డి, రంగారెడ్డి, వాసుదేవనాయక్, వైస్ఎంపిపి నాగభూషణంరెడ్డి, బుల్లెట్ బాబు, ఉద్యోగులు, వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హాజరైన వాలంటీర్లు, గృహ సారథులు

జగనన్న సంక్షేమ రథ సారధులు వాలంటీర్లు

- వైఎస్ కుటుంబంతోనే సంక్షేమ పాలన - సచివాలయాల కన్వీనర్లు,వాలంటీర్లు సమావేశంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ఆత్మకూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త జగనన్న సంక్షేమ రథ సారథులు వాలంటీర్లేనన్నారు. వాలంటీర్లను సమస్వయం చేసుకుని ప్రతి ఇంటికి కన్వీనర్లు, గృహ సారధులు వెళ్లి ప్రభుత్వ కార్యక్రమాలపై చైతన్య పరిచాలని రాప్తాడు నియోజవర్గ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సూచించారు.మండల కేంద్రంలో బుధవారం రామలింగేశ్వర కళ్యాణమండపంలో వాలంటీర్లు,కన్వీనర్లు ఏర్పాటుచేసిన సమావేశంలోఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి,జడ్పి ఛైర్మెన్ బోయ గిరిజమ్మ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి అయిన తర్వాత మన జీవితాల్లో కొత్త వెలుగులు నింపారన్నారు.ముఖ్యమంత్రి తీసుకొచ్చిన సచివాలయాలు,వాలంటీర్లు వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిందన్నారు. సంక్షేమ పాలన వైఎస్ కుటుంబంతోనే సాధ్యమైతుందన్నారు.నాడు రైతులను ఉచిత విద్యుత్ అందజేసి ఘనత వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి దన్నారు. తెలుగుదేశం పార్టీ వాళ్లు గొప్పలు చెప్పుకుంటూ ఉనికి కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. ప్రజల చెంతకు నేరుగా ప్రభుత్వాన్ని తీసుకొచ్చే కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారు.సచివాలయం కన్వీనర్లు,గృహసారథులు వాలంటీర్లకు పోటీకాదని తెలియజేశారు.వాలంటీర్లకు అన్ని విధాలా రక్షణగా ఉండేవారన్నది గుర్తుపెట్టుకోవ్వాలన్నారు. నాయకుడు అవసరం లేని సమాజాన్ని జగన్మోహన్‌రెడ్డి నిర్మించారన్నారు.ప్రతి 20 ఇళ్లలో ఒకరిని తీసుకొచ్చి నాయకత్వం అప్పగించారు.మన ప్రభుత్వం ఏం చేసింది,జగనన్న ఏం చేస్తున్నాడు,మన ఎమ్మెల్యే ఏం చేస్తున్నాడనే విషయాలను నిత్యం ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు.మన ప్రభుత్వం ఏమి చెప్పిందో ఆది చేస్తుంది,అదే చంద్రబాబు చెప్పిందేదీ చేయలేదు.ఇదే విషయాన్ని ప్రతి ఇంటికి వాలంటీర్లు సహకారం తీసుకొని తెలియపరిచాలన్నారు.ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది ఓటు రాజకీయాలు తీసుకొస్తున్నారు.ప్రజలను అప్రమత్తం చేయాలిని,కుల రాజకీయాలు తీసుకొస్తున్నారని కావున ప్రజలను అప్రమత్తం చేయాల న్నారు. నేను మీకు మేలు చేసి ఉంటే నాకు ఓటువేయండని ధైర్యంగా అడుగుతున్న వ్యక్తి జగన్మోహన్‌రెడ్డి.వచ్చే ఎన్నికలల్లో తప్పని సరిగా జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలుపించుకోవాలని కార్యకర్తలకు సూచిచారు.సచివాలయ వ్యవస్థను నిర్వీరం చేయాలని తెలుగుదేశం పార్టీ కుట్రపన్నుతుందని,అందులో భాగంగానే తాము అధికారంలోకి వస్తే సచివాలయ వ్యవస్థను రద్దు చేస్తాం,మళ్ళీ జన్మభూమి కమిటీలను తీసుకొస్తామని చెబుతున్నారన్నారు.రాష్ట్రానికి చంద్రబాబు,పరిటాల సునీత ప్రజలకు చేసిందేమిలేదన్నారు.చంద్రబాబు వీరిని వీధులుగా తిరుమంటుంటే మాకు ఇదేం కర్మరా బాబు అని చెప్పుకుంటూ తిరుగుతన్నారు.అధికారంలో ఉన్నన్ని రోజులు ప్రజల్ని మోసంచేశారు.చంద్రబాబు వ్యవసాయం దండగ అంటే,అదే వ్యవసాయం పండుగ చేసి చూపించిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డిదని కొనియాడారు.పైసా ఖర్చు లేకుండా పేరురూ డ్యాంకు నీళ్ల/ తీసుకురావచ్చుని తాము చెప్పితే అది మినరల్ వాటర్‌బాటిలా అని చంద్రబాబు ఎదేవాచేశారు.వైఎస్ఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతా పేరురూ డ్యాంకు నీళ్లు తీసుకొచ్చి నిరూపించామన్నారు.ఈ కార్యక్రమంలో యంపిపి హేమలత,వైస్ఎంపిపి నీలిమ,విజయ్‌కుమార్, సర్పంచులు,ఎంపిటిలు, డైరెక్టర్లు, కార్యకర్తలు, వాలంటీర్లు,సచివాలయం సిబ్బంది,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లు సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్య ప్రకాష్‌రెడ్డి,

ఎమ్మెల్యే అనంతను సత్కరించిన వక్ఫ్‌బోర్డు చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్



ఎమ్మెల్యే అనంతను సత్కరిస్తున్న వక్ఫ్‌బోర్డు చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్

అనంతపురం సిటీ, డిసెంబర్ 28 ప్రభాతవార్త అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని వక్ఫ్‌బోర్డుచైర్మన్ కాగజ్‌ఘర్‌రిజ్వాన్ ఘనంగా సత్కరించారు. జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్‌గా నియమితులైన కాగజ్‌ఘర్ రిజ్వాన్ బుధవారం అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని మరార్యద పూర్వకంగా కలిశారు. తన ఎంపికకకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. నూతన కమిటీ జిల్లాలో వక్ఫ్‌బోర్డు భూముల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అదే విధంగా వైసీపీ సీనియర్‌నేత అనంత చంద్రారెడ్డి, నగరమేయర్ వసీంలను కూడా ఆయన సత్కరించారు. నూతన చైర్మన్‌తోపాటు కమిటీ సభ్యులు సన్మాన కార్యక్రమంలోపాల్గొన్నారు. కార్యక్రమంలో పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు, వైసీపీ నేతలు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

రైతులు పండించిన పంటలపై దళారులది పై చేయి

కల్లాల్లో వేసిన పరిధాన్యం

బొమ్మనహాళ్, డిసెంబర్ 28 ప్రభాతవార్త : మండల పరిధిలోని పలు గ్రామాల్లో రైతులు పండించిన వరి, మొక్కజొన్న, పత్తి, మిరప పంటలు పండించిన రైతులకన్నా దళారులదే పై చేయి అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. 6 నుంచి 8 నెలలు రాత్రి పగలు కష్టపడి విత్తనాలు, ఎరువులు, నీళ్ల మందులు, కూలీలు, పెట్టుబడులు పెట్టి పండించిన రైతుకి గిట్టుబాటు ధర లేకపోయినా రెండు నిమిషాలు పనిచేసే దళారాలు మాత్రం బస్తాకు 30 రూపాయలు, క్వింటాకు 100 రూపాయలు చొప్పున రైతుల వద్ద వసూలు చేసి లబ్ధి పొందుతున్నారు. మండలంలో మార్కెట్‌యార్డు సౌకర్యం లేక పోవడంతో పక్క రాష్ట్రాల వ్యాపారులు పుట్టగొడుగుల్లా వెలిసి స్థానికంగా ఉండే దళారుల సహాయంతో జోబులు నింపుకుని సంపాదించుకుంటున్నారన్నారు. వ్యాపారులు, దళారులు ఏకమై తూకాల్లో మోసం, వే బ్రిడ్జిల్లో మోసం బస్తాపై 2 కేజీలు బ్యాగ్, ఇవన్నీ దళారులు వ్యాపారులకు లాభం. పండించిన రైతుకు మాత్రం అప్పులు, ఆత్మహత్యలు మిగిలాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు పంట నష్టపోయి పెట్టుబడి సైతం చేతికి వస్తుందో లేదో అని ఎదురు చూస్తున్న రైతన్నపై దళారులది మితిమీరిన భారంగా మారిందని రైతులు వాపోతున్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి మార్కెట్‌యార్డు వస్తుంది అన్న రైతులకు నిరాశ మిగిలిందన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్‌లు అడ్డు అదుపు లేకుండా ధరలు పెంచడంతో రసాయనిక ఎరువులకు రెక్కలు వచ్చి రైతులకు శాపంగా మారిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని దళారుల నుంచి రైతులను కాపాడాలని మండల రైతులు కోరారు.

బర్త్ సర్టిఫికెట్లు పొందని వారు 31లోపు పొంద వచ్చు

గుమ్మఘట్ట, డిసెంబర్ 28 ప్రభాతవార్త : 2016 నుంచి ఇప్పటి వరకు పిహెచ్‌సి గుమ్మఘట్టలో కాన్పులు అయి ఉండి, వారి పిల్లలకు కొన్ని అనివార్య కారణాల వల్ల ఆన్‌లైన్ బర్త్ సర్టిఫికెట్ తీసుకోని యెడల, వారికి 31/12/2022 తేదీ లోపు ఆన్‌లైన్‌బర్త్ సర్టిఫికెట్ ఇవ్వబడునని రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ ఆదేశాల మేరకు తెలియజేస్తున్నట్లు పిహెచ్‌సి డాక్టర్ రమేష్, కమ్యునిటీ హెల్త్ ఆఫీసర్ మురళీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున అలాంటి వారు మీ సచివాలయ గ్రామాల పరిధిలో ఎవరైనా ఉంటే వారికి తెలియజేసి, వారిని పిహెచ్‌సి గుమ్మఘట్టకు తగిన వివరములు, సరైన కారణాలు, తల్లి దండ్రుల ఆధార్‌కార్డులతో పిహెచ్‌సి గుమ్మఘట్టకు తప్పకుండా పంపాలని, ప్రభుత్వం ఇచ్చిన ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

ట్యాబులు పంపిణీ

ట్యాబులను పంపిణీ చేస్తున్న ప్రణయ్‌రెడ్డి

బెలుగుప్ప, డిసెంబర్ 28 ప్రభాతవార్త : మండల పరిధిలో వెంకటాద్రిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజు 8వ తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థులకు రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి వై.ప్రణయ్‌రెడ్డి ఆధ్వర్యంలో బైజూస్ ట్యాబులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ.. మన ముఖ్యమంత్రి అయినప్పుడు విద్యకు పెద్ద పీట వేశారని, పేద పిల్లలకు ఉన్నత సౌకర్యాలు కల్పిస్తున్నారని, ఈ ట్యాబుల ద్వారా టెక్నాలజీతో పెరుగుతుందని 8వ తరగతి చదువుతున్న ఎఫ్‌ఎ1 పరీక్షలకు బై జూస్ ట్యాబులు ఎంతో ఉపయోగపడుతాయని తెలిపారు. కార్పోరేట్ విద్యకుధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ శర్మ, ఈశ్వరప్ప, బసవరాజు, శ్రీనివాసులు, సిద్దన్న తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కొల్లాపురమ్మ దేవి ఉత్సవ వేడుకలు

అమ్మవారిని దర్శించుకుంటున్న దృశ్యం

బెలుగుప్ప, డిసెంబర్ 28 ప్రభాతవార్త : మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో బుదవారం ఘనంగా కొల్లాపురమ్మ దేవి ఊరు ఉత్సవ వేడుకల్లో ఆ గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవిని నందర్శించడానికి ఉరవకొండకు చెందిన వైకాపా నాయకులు యువజన విభాగ రాష్ట్ర నాయకులు ప్రణయ్‌రెడ్డి, భీమిరెడ్డి, ఎంపి తలారి రంగయ్య ముఖ్య అతిథులుగా ఆ గ్రామ ప్రజలు ఆహ్వానించి కొల్లాపురమ్మదేవికి దేవాలయంలో పూజలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన వారికి మర్యాద పూర్వకంగా గ్రామ ప్రజలు సత్కరించారు. సర్పంచు రామిరెడ్డి వచ్చిన అతిథులకు దుశ్శాలువాతో సన్మానించారు. వచ్చిన బంధువులంతా అమ్మవారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి భారీ బందోబస్తుతో ఎస్సై రామకృష్ణ నిర్వహించారు.

ఉపాధ్యాయులను బదిలీ చేయవద్దు
- బుదువర్తి గ్రామప్రజలు

వినతిపత్రం అందిస్తున్న బుదువర్తి గ్రామ ప్రజలు

బెలుగుప్ప, డిసెంబర్ 28 ప్రభాతవార్త : మండల పరిధిలో బుదువర్తి గ్రామానికి చెందిన ప్రజలు ఉపాధ్యాయులను బదిలీ చేయవద్దని మండల విద్యాధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ.. ఎన్నో సంవత్సరాల నుంచి మండల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ముగ్గురు ఉపాధ్యాయులు బదిలీ అవుతున్నారని తెలుసుకుని వారు చేసిన సేవలకు ఆ గ్రామ ప్రజలు బదిలీ చేయవద్దని వినపత్రం అందజేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు చదువుల్లో మార్పు వచ్చిందని, ఆ పాఠశాల ప్రహారీగోడ నిర్మించారని, చుట్టుపక్కల చెట్లు నాటించి ఎన్నో సేవలు చేసి బుదువర్తి ప్రాథమిక పాఠశాలను తీర్చి దిద్దారన్నారు. కనుక ఈ పాఠశాలలో ఉండే ఉపాధ్యాయులను బుదువర్తి పాఠశాలలోనే ఉండాలని ఆ గ్రామ ప్రజలు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఖాజాహుస్సేన్, శివన్న, చంద్రన్న, తిమ్మప్ప, సుంకన్న, లక్ష్మి, ఎర్రమ్మ, నారాయణమ్మ, దుర్గన్న, వెంకటేష్లు, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాసం దగ్ధం.. రూ. 15వేలు నష్టం
- దగ్ధమైన పశుగ్రాసం వద్దకు ఏ అధికారి రాలేదు
- ప్రభుత్వం ఆదుకోవాలని రైతు శర్మాస్ వలి

ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతు శర్మాస్‌వలి

కణేకల్లు, డిసెంబర్ 28 ప్రభాతవార్త : కణేకల్లు పట్టణానికి చెందిన రైతు చిన్న వాకిలి శర్మాస్‌కి నేషనల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ సమీపాన నిల్వ ఉంచుకున్న రూ. 15 వేలు విలువ చేసే రెండు ఎకరాల పశుగ్రాసంకు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుని పూర్తిగా కాలి బూడిద అయిన సంఘట బుధవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న రైతు చిన్నవాలికి శర్మాష్ వలి అమ్మటానికి సిద్ధంగా ఉంచుకున్న పశుగ్రాసం దగ్ధం కావడంతో కన్నీరు మన్నీరు అయ్యారు. పశుగ్రాసం దగ్ధమైన ఏ అధికారి రాలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వం నుంచి నష్ట పరిహారం అందేలా చూడాలని రైతు విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు అందిన ట్యాబ్‌లు

నాగలాపురంలో విద్యార్థులకు ట్యాంబ్‌లు పంపిణీ

గొడిసెలపల్లిలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

హోసగుడ్డంలో విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

కాదలూరులో సర్పంచు దంపతులు ట్యాబ్‌లు పంపిణీ

డి.హిరేహాళ్ డిసెంబరు 28 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు డిజిటల్ విద్య అందించాలన్న తలపెట్టిన సంకల్ప లో భాగంగా డి.హిరేహాళ్ మండలంలోని 15 పాఠశాలల్లో 835 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు మంజూరు చేసింది. బుధవారం మండలంలోని నాగలాపురం, హోసగుడ్డం, గొడిసెలపల్లి, కాదలూరు, కల్యం తదితర గ్రామాల్లోని పాఠశాలల విద్యార్థులకు స్థానక విద్యా కమిటీ ఛైర్మెన్లు, సర్పంచులు, వైకాపా నాయకులు విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేశారు. నాగలాపురం పాఠశాలలో 38, హోసగుడ్డం పాఠశాలలో 17, కాదలూరు పాఠశాలలో 22, గొడిసెలపల్లి పాఠశాలలో 81, కల్యం పాఠశాలలో 45 మంది విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేయడం జరిగింది. నాగలాపురంలో ఎంపీపీ సలహాదారులు హొన్నూరుస్వామి, హోసగుడ్డంలో విద్యాకమిటీ ఛైర్మెన్ ఉమేష్, గొడిసెలపల్లి పాఠశాలలో సర్పంచు సలహాదారులు రాళ్ళ తిమ్మారెడ్డి, కాదలూరు పాఠశాలలో సర్పంచు దంపతులు లీలావతి, హనుమంతరెడ్డి, కల్యంలో సర్పంచు సలహాదారులు నాగరాజు, ఎంపీటీసీ సలహాదారులు సురేష్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఇందులో సర్పంచు శ్రీనివాసులురెడ్డి, గోపాలరెడ్డి, గన్నిగౌడు తదిరులు పాల్గొన్నారు.

తనిఖీల్లో తేలిన దుర్వినియోగం

సామాజిక తనిఖీల ప్రజా వేదికలో అధికారులు

డి.హిరేహాళ్ డిసెంబరు 28 ప్రభాతవార్త : మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 2020-2022 సంవత్సరాల్లో జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీలు జరిగాయి. బుధవారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో అధికారులు సమాజాక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. రెండు సంవత్సరాల్లో జరిగిన 1661 ఉపాధి పనులపై గత వారం రోజులు గా సామాజిక తనిఖీల బృందాలు 16 పంచాయతీల్లో రూ.15,123,415 కోట్లతో జరిగిన ఉపాధిపనులను తనిఖీ చేశారు. ఇందులో పంచాయతీరాజ్ రూ.13,221,1348లు, ఎస్ఎస్ఎ రూ.50,38,404లు, ఎస్ఎఆర్‌పి రూ.1,23,946లు, ఆర్‌డబ్ల్యూఎస్ రూ.25,86,677లతో ఉపాధి పనులు జరిగాయి. ఇందులో కూలీల రూపంలో రూ.14,184,961లు, సామాగ్రి రూపంలో 9,38,454లు ఉపాధి నిధులు ఖర్చు చేయడం జరిగింది. సామాజిక తనిఖీ బృందాలు చేసిన తనిఖీల్లో పంచాయతీరాజ్ పరిధిలో జరిగిన పనుల్లో రూ.2.50లక్షలు సిమెంటు దుర్వినియోగం జరిగినట్లు తేల్చగా అధికారులు రికవరీకి ఆదేశించారు. ఉపాధి పనులకు సంబందించిన రికార్డులు సక్రమగా నిర్వహించలేదని రూ.12,883లు అపరాద రుసుం విదించారు. ఈ ప్రజావేదికలో జెడ్పీటీసీ హసీనాబాను, ఎంపీపీ మల్లాపురం పవిత్ర, అధికారులు డిఈఓ రమణారెడ్డి, అడిషినల్ పీడీ సుధాకర్‌రెడ్డి, ఎపీడీ జయశెంకర్‌బాబు, వెలుగు ఏసీ గంగాధర, ఎంపీడీఓ భాస్కర్‌బాబు, పిఆర్ జేఈ లక్ష్మీనారాయణ, ఉపాధి హామీ ఎపీఓలు ఓబులప్ప, ధనుంజయ, టెక్నికల్ అసిస్టెంట్లు, క్షేత్రసహాయకులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీసుబ్రమణ్యస్వామి షష్టి

శ్రీసుబ్రమణ్యస్వామిని అలంకరించిన దృశ్యం

చిలమత్తూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త : మండలంలోని చేనేపల్లి గ్రామంలో బుధవారం తొలి షష్టి సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించే శ్రీసుబ్రమణ్యస్వామి వేడుకలకు భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. ఉదయం నుండి సుబ్రమణ్యస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం పక్కగా వున్న పుట్టలో పాలు పోసి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని దేవాలయం కమిటీ సభ్యులు నిర్వహించారు. స్వామివారికి మహా మంగళహారతి, విశేష పూజలు నిర్వహించగా ఈ వేడుకల్లో నియోజకవర్గంలోని పలువురు ప్రజాప్రతినిధులు, వైసిపి, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆంధ్రా, కర్నాటక ప్రాంత ప్రజలు పెద్దఎత్తున పాల్గొనగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చిలమత్తూరు ఎస్ఐ శ్రీనివాసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. దేవాలయం వద్ద భక్తుల సఖ్యల ఎక్కువ కావడంతో క్యూలైన్‌లో భక్తులు ఇబ్బందులు పడ్డారు. కొంత మంది భక్తులు స్వామివారి దర్శనం కుదరక పుట్టకు, నాగులకు పూజలు చేసుకుని వెనుతిరిగారు. అయితే మధ్యాహ్నం అనంతరం భక్తుల సంఖ్య తగ్గుముఖం పట్టడంతో స్వామివారి దర్శనం సాఫీగా జరిగింది. వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు సహకరించిన పోలీసులు, సచివాలయం మహిళా పోలీసులు, చిలమత్తూరు-2 సచివాలయం సిబ్బంది, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి చేనేపల్లి గ్రామపెద్దలు, ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక

మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి

లేపాక్షి, డిసెంబర్ 28 ప్రభాతవార్త : మండల కేంద్రమైన లేపాక్షిలో ఏఐఎస్ఎఫ్ మండల నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆర్‌జిహెచ్ ఫంక్షన్‌హాల్‌లో ఏఐఎస్ఎఫ్ నాయకులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐఎస్ ఎఫ్ సత్యసాయి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి హాజరై విద్యార్థులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి నూతన మండల కమిటీని ఏర్పాటు చేశారు. మండల కమిటీ అధ క్షునిగా ఉదయ్‌కిరణ్, కార్యదర్శిగా పవన్, ఉపాధ్యక్షులుగా మహమ్మద్‌గౌస్, లోకేష్, లోకేష్, సాగర్, అబ్రహం, సహాయ కార్యదర్శులుగా సురేష్, భరత్, షాకీబ్, మహేష్, అశోక్, కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు రోజుల్లో మండలంలోని విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహమూర్తి, ఏఐఎస్ఎఫ్ నాయకులు శేఖర్, సంతోష్, భరత్, అనిల్‌కుమార్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ ఆయుధాల కేసులో మీడియా అసత్య ప్రచారాలు చెయ్యొద్దు
-డిఎస్‌పి శ్రీనివాసులు

విలేఖరులతో మాట్లాడుతున్న డిఎస్‌ఫి శ్రీనివాసులు

కళ్యాణదుర్గం -ప్రభాతవార్త : కళ్యాణదుర్గం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని డి.హీరేహాళ్ ప్రాంతంలో ఇటవల అక్రమ అయుధాల ముఠాను అరెస్టు చేసామని, అయితే కొందరు పత్రికల్లోనూ, సోషియల్ మీడియా, ఎలెక్ట్రానిక్ మీడియాల్లో అసత్య సమాచార ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇలాంటి సంఘటనలపై ప్రత్యేక నిఘా ఉంచామని, చట్టపరిధిలో చర్యలు తీసుకుంటామని డిఎస్‌పి శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రెండు రోజుల క్రితం పట్టుబడిన అక్రమ అయుధాల ముఠాలో తయారీదారులు మధ్యప్రదేశ్, కర్నాటకలోని బెంగళూరు, గోవా ప్రాంతాలకు చెందిన వారుగా గుర్తించామన్నారు. ఈ ముఠాకు రాష్ట్రంలోని ఏ రాజకీయ పార్టీలకు, రాజకీయ అనుచరులకు ఎలాంటి సంబంధం లేదని తమ దర్యాప్తులో స్పష్టమైందని పేర్కొన్నారు. కనుక అవాస్తవాలు, లేనిపోనివి అపాదించి అలజడి సృష్టించే వారిపై నిఘా ఉంచామని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ శ్రీనివాసులు, పట్టణ-రూరల్ ఎస్ఐలు నాగమధు, సుధాకర్‌లు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి ఏ గ్రామంలోనూ కనిపించని అభివృద్ధి
-ఉమామహేశ్వరనాయుడు
-గ్రామాల్లో బురదరోడ్లుకు మోక్షం లేదా..?

తెనగల్లులో ఇదేం ఖర్మలో ప్రజలతో మాట్లాడుతున్న ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయుడు

కళ్యాణదుర్గం -ప్రభాతవార్త : వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, ఏ గ్రామంలో చూపిన అభివృద్ధిలేని అధ్వాన్న పరిస్థితులు ఉన్నాయని, మూడున్నర సంవత్సరాల పాలనలో కుందుర్పి మండలం తెనగల్లు గ్రామంలో కనీసం ఒక రోడ్డును కూడా నిర్మించలేదు అనేందుకు బురదమయమైన రోడ్లే నిదర్శమని టిడిపి ఇన్‌చార్జి ఉమామహేశ్వరనాయులు పేర్కొన్నారు. బుధవారం మండల కన్వీనర్ ధనుంజయ అధ్వర్యంలో తెనగల్లులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జండాలు, ఇదేం ఖర్మ ప్లేకార్డులు చేతబట్టి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో అడుగుపెట్టేందుకు వీలులేకుండా చిన్నపాటి వర్షానికే బురదమయం అయిన రోడ్లను గ్రామస్థులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో ఉమా మాట్లాడుతూ జగన్‌రెడ్డి ప్రభుత్వం గ్రామసర్పంచులను ఉత్సవవిగ్రహాలుగా మార్చేసిందని, గ్రామ పంచాయతీ నిధులన్నీ మళ్లించుకుని గ్రామాలను గాలికి వదలేసిందని దుయ్యబట్టారు. అందుకే పాలన చేతకాని వైకాపా ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలు సిద్ధమవుతున్నారని, ఎవుడు ఎన్నికలు జరిగినా జగన్‌రెడ్డిని మరోఛాన్సు ఇవ్వకుండా ఇంటికి పంపుతారన్నారు. అందుకే 2024లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుంటేనే భావితరాల భవిష్యత్తుకు, రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దొడగట్ట నారాయణ,తలారి సత్యప్ప, వివిధ గ్రామాల నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కొత్తకోట సోమశేఖర్ రెడ్డి

మృతుడి భార్యను పరామర్శిస్తున్న కొత్తకోట సోమశేఖర్ రెడ్డి

బుక్కపట్నం, డిసెంబర్ 28, ప్రభాతవార్త : ఈ నెల 23న జరిగిన ద్విచక్రవాహనాల ప్రమాదం సంఘటనలో తీవ్రంగా గాయపడి 27వ తేది మృతి చెందిన మానేని కిష్టయ్య కుటుంబాన్ని వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర సిఇసి సభ్యుడు కొత్తకోట సోమశేఖర్ రెడ్డి బుధవారం పరామర్శించారు. మంగళవారం పోస్టుమార్టం పూర్తి కావడంతో బుధవారం ఆయన స్వగ్రామమైన సిద్ధరాంపురం పంచాయతీ, కొట్టాల పల్లికి భౌతిక కాయాన్ని తీసుకువచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. బుధవారం అంత్యక్రియలకు హాజరైన కొత్తకోట సోమశేఖర్ రెడ్డి కిష్టయ్య భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంరతం ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి తనతో పాటు పార్టీ మీకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మృతుడి చిన్నకుమారుడికి కోరిన చోట ఇంటర్ చదివించే బాధ్యతను తాను తీసుకుంటున్నట్లు తెలియజేశారు. మృతుడి భార్య రమణమ్మకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట సిద్ధరాంపురం సర్పంచ్ రమణయ్య, వైస్ సర్పంచ్ చెన్నప్ప, ఎంపిటిసి చెన్నుడు, రాష్ట్ర బిసి సంయుక్త కార్యదర్శి సిద్ధరాంపురం కేశప్ప, డీలర్ చెన్నుడు, యువనాయకుడు కేశవ, బోజ్జప్ప తదితరులు పాల్గొన్నారు.

9 కెజీల గంజాయి కాల్చివేత

గంజాయిని తగులబెడుతున్న దృశ్యం

పుట్టపర్తి, డిసెంబర్ 28, ప్రభాతవార్త : శ్రీసత్యసాయి జిల్లా పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్‌ల నందు ఎన్‌డిపిఎస్ కేసులలో పట్టుబడ్డ 9 కెజిల గంజాయిని జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ ఆధ్వర్యంలో పుట్టపర్తి పట్టణంలోని మారుగోలు ండ సర్వే నెంబర్ 504 వద్ద ఇతర జిల్లా పోలీసు అధికారుల సమక్షంలో కాల్చివేశారు. ఇందులో 7 కెజీలు చిలమత్తూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుబడగా, 2 కెజీలు హిందూపురం రూరల్ అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుకున్నట్లు జిల్లా పోలీస్ కార్యాలయ వర్గాలు తెలియజేశాయి. దీని విలువ సుమారు 15 లక్షలవరకు ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ఎస్‌పి రాహుల్‌దేవ్ సింగ్ మాట్లాడుతూ, గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల రవాణా మరియు వినియోగంపై జిల్లా పోలీస్ యంత్రాంగం ఉక్కు పాదం మోపుతుందన్నారు. కావున యువత ఎవరూ కూడా మాదకద్రవ్యాలు తీసుకోవడానికి అలవాటు పడి వారి జీవితాలను నాశనం చేసుకోరాదని, మాదక ద్రవ్యాలువినియోగించినా, రవాణా చేసిన కఠిన శిక్షలు ఎదుర్కొవాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పితో పాటు అదనపు ఎస్‌పి కె.వి.రామకృష్ణప్రసాద్, డిసిఆర్‌బి సిఐ గంట సుబ్బారావు, హిందూపురం రూరల్ సిఐ కృష్ణారెడ్డి, చిలమత్తూరు ఎస్ఐ పి.శ్రీనివాసులు, అడ్మిన్ ఆర్ఐ టైటాస్ పాల్గొన్నారు.

రూరల్ పోలీస్ స్టేషన్‌లో వాహనాలు వేలం

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 28, ప్రభాతవార్త : వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను రూరల్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం వేలం వేయడం జరిగింది. సెబ్ సిఐ మాధవిలత ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఎస్ఐ బాబ్జాన్ తెలియజేశారు. మొత్తం 8 వాహానాలలో ఐదు ద్విచక్రవాహనాలు ఒక కారు వేలం పాటలో వినియోగదారులు దక్కించుకున్నారన్నారు. ఈ వేలంలో ప్రభుత్వానికి రూ.85,196ల ఆదాయం వచ్చినట్లు ఎస్ఐ తెలియజేశారు. ఇంకా మూడు వాహనాలు మిగిలి ఉన్నాయని, వాటిని కూడా త్వరలో వేలం వేయడం జరుగుతుందన్నారు.

సంక్షేమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి
-అపోహలు వీడి కలిసి పనిచేద్దాం
-కన్వీనర్ల సమావేశంలో ఎంఎల్‌సి, కొండూరు వేణు

సమావేశంలో మాట్లాడుతున్న కొండూరు వేణుగోపాల్‌రెడ్డి, చిత్రంలో ఎంఎల్‌సి ఇక్బాల్

హిందూపురం, డిసెంబర్ 28 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎంఎల్‌సి ఇక్బాల్, వైకాపా సీనియర్ నేత కొండూరు వేణుగోపాల్‌రెడ్డిలు తెలిపారు. బుధవారం పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో అర్బన్, రూరల్ పరిధిలోని సచివాలయాల కన్వీనర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం టికెట్ ఎవరికి కేటాయించినా హిందూపురంలో వైకాపా జెండా ఎగురవేసేందుకు అందరం కలిసి కట్టుగా కృషిచేద్దామని ఎమ్మేల్యే అభ్యర్థి ఎవరని నిర్ణయించుకోకుండా అధిష్టానం నిర్ణయాన్ని అనుసరించాలని అపోహలు వీడి పార్టీ అభివృద్ధి కోసం అందరం కృషి చేయాలన్నారు. అదేవిధంగా పెన్షన్ల తొలగింపుపై ప్రతిపక్షం చేస్తున్న ఆరోపణలు అవాస్తవమని పెన్షన్ల తొలగింపుకు కేవలం నోటీసులు మాత్రమే అందచేశారని అర్హత ప్రమాణాలు చూపుతూ సంబంధిత అధికారులకు తెలియచేస్తే ఫించన్ల తొలగింపు జరగదన్నారు. ఈ సమావేశంలో సర్పంచులు, ఎంపిటిసిలు, వార్డు వాలంటీర్లు, వార్డు మెంబర్లు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైభవంగా సుబ్రమణ్య షష్టి

పరిగి, డిసెంబర్ 28 ప్రభాతవార్త : మండలంలోని పైదేటి సంగమేశ్వరం వద్ద గల శివాలయంలో సుబ్రమణ్య షష్టిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. షష్టి సందర్భంగా ప్రజలు స్వామివారిని దర్శించుకునేందుకు పెద్దఎత్తున తరలించారు.

నేడు వాహనాల వేలం

హిందూపురం టౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త

అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడిన వాహనాలకు గురువారం హిందూపురం సెబ్ పోలీసుస్టేషన్, రెండవ పట్టణ పోలీసుస్టేషన

03ATP28_03ATP28.qxd 28-12-2022 PM 10:55 Page 1

జిల్లా కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్ - నేటికీ జీసీడీవోపై విచారణ చేయని డీఈవో

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త

జీసీడీవో కేజీబీవీల పర్యవేక్షణను గాలికి వదిలేయడంతో ఇటీవల కాలంలో జరిగిన ఘటనలపై ఈ ఎడాది అక్టోబర్ 17న జీసీడీవో నిర్లక్ష్యం...కేజీబీవీల్లో పలు ఘటనలు...! అనే శీర్షిక, అదే విధంగా ఈనెల 4న కేజీబీవీల పర్యవేక్షణ గాలికి...! అనే శీర్షికతో వార్త దినపత్రికలో కథనాలు ప్రచురితం అయ్యాయి. అదే విధంగా ఈ నెల 5న కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో జరిగిన స్పందనలో జీసీడీవోపై చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాలు జిల్లా కలెక్టర్‌కి రాత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. ఇందుకు కలెక్టర్ స్పందించి జీసీడీవోపై విచారణ చేసి నివేదిక అందజేయాలని డీఈవోని ఆదేశించడం జరిగింది. కానీ డీఈవో నేటికి జీసీడీవోపై విచారణ చేయకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తుంది. ఇదే విషయంపై పలు మార్లు ఆర్జేడీ-డీఈవోను విలేఖర్లు అడగగా...తాను బిజీగా ఉన్నానని, విచారణ చేసి చర్యలు తీసుకుంటాములే అని నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం గమనార్హం. విచారణ చేసే విషయంలో డీఈవో-ఆర్జేడీ ఇలా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో అర్థం కావడం లేదు. జీసీడీవో ఆ పోస్టులోకి అడ్డదారిలో వచ్చింది. కనీసం దరఖాస్తు చేయకుండా, ఇంటార్వ్యూకి రాకుండా గతంలో ఎప్పుడో వచ్చిన నోటిఫికేషన్‌లో స్కూల్ అసిస్టెంట్ స్థాయి హోదాలో అసిస్టెంట్ సెక్రటరియల్ పోస్టుకి ఆమె దరఖాస్తు చేసుకోయింటే అధికారులు ఆమెను జీసీడీవోగా ఎంపిక చేయడం గమనార్హం. కనీసం జాబ్‌చార్ట్ ప్రకారంగా అయినా ఆమె విధులు నిర్వర్తింకపోవడం వలన ఆమె జీసీడీవోగా వచ్చినప్పటి నుంచి నేటి వరకు పలు కేజీబీవీల్లో పలు ఘటనలు జరిగాయి. ఆ ఘటనలను పరిశీలిస్తే ఆమె తన విధులను ఎంత బాధ్యాత యుతంగా నిర్వర్తిస్తుందో అర్థం చేసుకోవచ్చు. కనీసం ఇప్పటికైనా డీఈవో స్పందించి జీసీడీవోపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని పలు విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి. అయితే దీనిపై డీఈవో ఏ విధంగా స్పంది స్తారన్నది వేచి చూడాల్సిందే.

జీసీడీవో విభాగం

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలన్నదే జగనన్న ఆకాంక్ష - సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి

శింగనమల, డిసెంబర్ 28 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మ నశ్రీరామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా ప్రభుత్వం అంది ంచే ట్యాబులను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మన శ్రీరామి రెడ్డి, ఎంపిపి యో గేశ్వరి, జడ్పిటిసి కంచి రెడ్డి సుధ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలన్న దే జగనన్న ఆకాంక్ష అని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డిలు నియోజకవర్గ వ్యాప్తంగా నాడు-నేడు ద్వారా పాఠశాలల రూపు రేఖలు మార్చారని, పాఠశాలల్లో ఏ సమస్య వచ్చినా నేరుగా తమను సంప్రదించాలన్నారు. విద్యార్థులకు అండగా ఉంటూ వారికి ఏ సమస్య వచ్చి నా తాము ముందుంటామని వారు పేర్కొన్నట్లు వారు తెలిపారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచు నాగము నెమ్మ, ఎంఇఓ నరసింహరాజు, వైస్ఎంపిపి విజయ, తహశీల్దారు ఈశ్వర మ్మ, ఎంపిడిఓ నిర్మలాకుమారి, ప్రధానోపా ధ్యాయురాలు సుజాత, వైసీపీ మండల కన్వీనర్ పట్నం నగేష్, ఈస్ట్ నర్సాపురం గ్రామ సర్పంచు గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి

విద్యార్థులకు ట్యాబులు పంపిణీ చేస్తున్న ఎంపిపి యోగేశ్వరి

ట్యాబ్‌లతో విద్యార్థులు విజ్ఞానం పెంచుకోండి ప్రజాప్రతినిదులు

బుక్కరాయసముద్రం డిశంబర్ 28 ప్రభాతవార్త

విద్యార్థులు ట్యాబ్‌లతో మరింత విజ్ఞానం పెంచుకోవాలని ప్రజా ప్రతినిధులు ఎంపిపి సునీత,జడ్పిటీసి నీలం భాస్కర్ అన్నారు.బుదవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల,కెజిబివి పాఠశాలతో 8వ తరగతి చదువుచున్న విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీచేశారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు బుక్కరా యసముద్రం మండల పరిదిలోని బుక్కరాయసముద్రం, కెజిబివి, రోటరీపురం, శిద్దరాం పురం,తదితిర పాఠశాలలో చదువుచున్న విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీచేశారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ట్యాబ్‌లను పంపి ణీచేశారు.ట్యాబ్‌లో నిక్షిప్తమైన సమాచారం చాలా ఉపయుక్తంగా ఉందన్నారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగ న్‌మోహన్‌రెడ్డి విద్యాకు పెద్ద పీట వేశారు. నాడు-నేడు కింద పాఠశాలలను ఎంతో అ భివృద్ధి చేశారు. విద్యార్థుల భవిష త్తు కోసం అమ్మ ఒడి, విద్యా దీవెన తదితిర పథకాలను ప్రవేశపెట్టారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచి పేరు తీసుకరా వాలన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వైస్ఎంపిపి-2 లక్ష్మి నారాయణ, బుక్కరాయసముద్రం సర్పంచు పార్వతి,ఎంపిటీసి కాలవ వెంకటలక్ష్మి,ఎంఇఓ గురుప్రసాద్,కెజిబివి ఎస్ఓ నాగవేణి, ఉపాధ్యాయులు తదితిరులు పాల్గొన్నారు.

ట్యాబ్‌లు పంపిణీచేసిన విద్యార్థులతో ప్రజా ప్రతినిదులు

నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం చేద్దాం
- రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ సభ్యులు దేగల కృష్ణమూర్తి

శింగనమల, డిసెంబర్ 28 ప్రభాతవార్త

.తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తలపెట్టిన 400 రోజుల్లో 4వేలకిలో మీటర్ల యువగళం పాదయాత్ర విజయవాడలోని పార్టీ కార్యాలయంలో, జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు, పొలిట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు, నిమ్మ కాలయ చినరాజప్ప తదతరులు పాల్గొన్నారు. ఇదే కార్య క్రమంలో రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ సభ్యులు దేగల కృష్ణమూర్తి పాల్గొన్నారు. సమావేశం అనం త రం ఆయన మాట్లాడుతూ.. జనవరి 27న ప్రారంభం కానున్న నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం చేయాలని కోరారు.

పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

కెజిబివి సిబ్బందికి జీతాలను వెంటనే ఇవ్వాలి
- సీఎంకి పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు విజ్ఞప్తి

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 28 ప్రభాతవార్త

సమగ్ర శిక్ష అభియాన్ (ఎస్ ఎస్ఏ) ఆధ్వర్యం లోనడుస్తున్న కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయ(కెజిబివి)ల్లో పని చేస్తున్న సిబ్బందికి నవంబర్ నెల జీతాలు ఇంత వరకు అందలేదు. వీటిల్లో దాదాపు 2,600 మంది పనిచేస్తున్నారు. ఒప్పంద ప్రాతిపదికన పనిచేసే ఉద్యోగులకు ఒకటో తేదిన జీతాలు ఇవ్వకపోతే ఎలా బతకాలని ముఖ్య మంత్రిని పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి పోతుల నాగరాజు విజ్ఞప్తి చేశారు. 2023 సంవ త్సరానికి అయినా కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనాలు పెంచాలని ఇప్పటి వం ్కు పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బకాయిలను చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పోతుల నాగరాజు

వంద విద్యా సంస్థలలో వేమన పద్య పోటీలను విజయవంతం చేద్దాం

అనంతపురం, డిసెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

వేమన పద్యాలను విద్యార్థులలోకి తీసుకెళ్లడంలో భాగంగా వంద విద్యా సంస్థలలో వేమన పద్య పోటీలను నిర్వహిస్తున్నామని వేమన ఫౌండేషన్ అధ్యక్షులు కాడా రామకృష్ణారెడ్డి, కార్యదర్శి అప్పిరెడ్డి హరినాథరెడ్డిలు పేర్కొన్నారు. జనవరి 19న వేమన జయంతి సందర్భంగా ఆయా పాఠశాలలకు ప్రశంసా పత్రాలు, వేమన పుస్తకాలు, మెడల్స్ అందజేస్తామని ఆసక్తి గల విద్యా సంస్థలు 9963917187 నెంబర్‌ను సంప్రదించి నమోదు చేసుకోవాలని కోరారు.

రేపు పది ఫలితాలపై సమీక్ష సమావేశం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త

పదో తరగతి పరీక్ష ఫలితాల ఉత్తీర్ణత శాతం పెంచడానికి ఈ నెల 30వ తేది నగరంలోని కలెక్టరేట్ రెవెన్యూ భవన్‌లో ఉద యం 9:30 గంటలకు జిల్లా కలె క్టర్ షమీక్ష సమావేశం నిర్వహి స్తున్నట్లు ఆర్జెడి/డిఈఓ యం. వెంకట కృష్ణారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి అనంతపురం జిల్లాలోని అన్ని ప్రభుత్వ హై స్కూల్ హెచ్ ఎంఉల, రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపాల్స్ తప్పకుండా హాజరు కావాలన్నారు. అందరూ గత సంవత్సరం 10వ తరగతి ఫలితాలు వివరాలు, ఈ సంవత్సరం అనంత సంకల్పంలో భాగంగా మొదటి రౌండ్ ఫలితాల వివరాలతో హాజరు కావాలన్నారు. ఏ ఒక్కరికీ మినహాయింపు లేదని, అందరూ తప్పక హాజరు కావాలని అన్నారు.

II కేసుల్లో స్వాధీనం చేసుకున్న 28,355 కిలోల గంజాయి దగ్ధం

అనంతపురం క్రైం, డిసెంబర్ 28 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో పోలీసులు ఇదివరకు నమోదు చేసిన 11 కేసుల్లో స్వాధీనం చేసుకున్న 28,355 కిలోల గంజాయిని జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగి నెల్లి దగ్ధం చేశారు. స్థానిక డిటిసి ఆవరణంలోని బహిరంగ ప్రాంతంలో గంజాయిని పోసి నిప్పు పెట్టి కాల్చే శారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు, సిసిఎస్ డీఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, డిటిసి డిఎస్పీ ప్రసాదరావు, అనంతపురం తహ శీల్దారు శ్రీధర్, త్రీ టౌన్ సిఐ కత్తి శ్రీనివాసులు, డిసీఆర్‌బి సిఐ విశ్వనాథచౌదరి, పవన్‌కుమార్, వ్యవసాయాధికారి వెంకటేశ్వరప్రసాద్, ఏఎస్ఐ రజాక్, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

గంజాయిని కాల్చుతున్న దృశ్యం

నేడు గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై జిల్లా స్థాయి పోటీలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త

ఈ నెల 29న నగరంలో జిల్లా సైన్స్ సూఎంటర్‌లో ఉదయం 10 గంటలకు గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టంపై జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆర్జెడి/డీఈఓ యం.వెంకటకృష్ణారెడ్డి, జిల్లా సైన్స్ అధికారి బాల మురళీ కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలకు పాఠస్థాయి ప్రతమ విఏతలను పంపాలని హెచ్ఎంలని ఆదేశించారు. వక్తృత్వ, వ్యాసచరన, పోస్టర్ కటింగ్స్‌పై పోటీలు నిర్వహించబడుతుందన్నారు. ప్రభుత్వ జిల్లా పరిషత్, మున్సిపల్, కస్తూర్బా పాఠశాలల్లో 8, 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులు అన్నారు. ఈ పోటీలు ఇంగ్లీష్, తెలుగు మాధ్యమములో నిర్వహించబడుతుందన్నారు.

అర్హులైన పేదప్రజలకు ఇంటి స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించండి - సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రాంభూపాల్

నిరసన తెలియజేస్తున్న సిపిఎం పార్టీ నాయకులు

గార్లదిన్నె, డిసెంబర్ 28 ప్రభాతవార్త

గార్లదిన్నె సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టినటువంటి అర్హులైన పేద ప్రజల కోసం ఇంటి స్థలాలు కేటాయించి ఇల్లు నిర్మించాలని పేద ప్రజలు తరపున గుత్తి నుంచి అనంతపురం కలెక్టరేట్ వరకు పాదయాత్ర చేపట్టినటు వంటి సిపిఎం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో కల్లూరు గ్రామం నీలం సంజీవరెడ్డి సర్కిల్‌లో మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి రాంభూపాల్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్‌సిపి అధికారం చేపట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో పేద ప్రజలకు ఎక్కడ న్యాయం చేకూర్చడం లేదని అధికారంలో ఉన్నటువంటి వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అర్హులైన పేద ప్రజలకు ఇంటి స్థలాలతోపాటు ఇంటి నిర్మాణం కూడా చేపట్టి ఇవ్వడం జరుగుతుందని హామీలు ఇవ్వడం జరిగింది, అవి మాత్రం ఎక్కడ నెరవేర్చకుండా లబ్దిదారులే ఇళ్లు నిర్మించుకోవాలని అర్హులైన పేద ప్రజలకు మాత్రం ఇంటి స్థలాలు కూడా కేటాయించక పోవడం చాలా సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక ఎస్ఎం బాషా, జిల్లా కమిటీ సభ్యులు నాగరాజు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు, భాస్కర్ మూర్తి, బాల రంగయ్య, సిపిఎం మండల కార్యదర్శి చెన్నారెడ్డి, ఎండి రాముడు, నల్లప్ప, ఓబులేసు, శంకర్, ఇస్మాయిల్, నాగమ్మ, లక్ష్మిదేవి, నాగార్జునరెడ్డి, తిమ్మారెడ్డి, వెంకటరాముడు తదితరులు పాల్గొన్నారు.

సమగ్రశిక్ష కార్యాలయం సామాగ్రి తరలింపు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త

.జిల్లాల విభజనలో భాగంగా అనంతపురం జిల్లా సమగ్రశిక్ష కార్యాలయం లోని సగం పోస్టులను దాదాపు రెండు నెలల క్రి తం రాష్ట్ర ఉన్నతాధికారులు కొత్తగా ఏర్పాటు అయిన శ్రీ సత్యసాయికి కేటాయించారు. నూతన జిల్లాలో సమగ్ర శిక్ష కార్యాలయం బుక్కపట్నం పాత డైట్ కళాశాలలో వుంది. అక్కడ ఉద్యో గులను కావాల్సిన ఫర్నీ చర్స్, టేబుళ్లు, కంప్యూటర్లు, ఇతర సామాగ్రి లేక పోవడంతో ఉన్నతా ధికా రుల అనుమతితో బుధవారం అనంతపురం జిల్లా సమగ్రశిక్ష కార్యాల యం నుండి కావాల్సిన ఫర్నీచర్స్, టేబుల్స్, బీరువాలు, ఫైల్స్, కంప్యూ టర్లను ఒకప్రైవేట్ వాహనం నుంచి కొత్త జిల్లాకు తీసుకెళ్ళారు.

వాహనంలోకి సామాగ్రిని ఎత్తుతున్న దృశ్యం

ఖైదీల వ్యవసాయ క్షేత్రం లో బహిరంగ వేలం

బుక్కరాయసముద్రం డిశంబర్ 28 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రెడ్డిపల్లి సమీపంలో ఉన్న ఖైదీలవ్యవసాయ క్షేత్రంలో బుదవారం కడప రేంజ్ జైళ్ళశాఖ డిఐజి యస్. రాహుల్ ఆధ్వర్యంలో సఫోటా,చింతపండు ఫలసాగులను బహిరంగ వేలం పాట నిర్వహించారు.ఇందులో సపోటా ఫలసాగును రూ,33500 లకు సాంబశివారెడ్డి కి అమ్మడం జరిగింది.అదేవిధంగా చింత ఫండు పలసాగును 23000 రూపాయలకు శ్రీనివాసుల కు అమ్మడం జరగిందని డిఐజి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఖైదీల వ్యవసాయ క్షేత్రం పర్యవేక్షణ అదికారి చిన్నారావు,యం.షఫీ-ఉర్-రెహ్మాన్ జిల్లా కారాగార పర్యవేక్షణాధికారి, సిహెచ్చ్ చిన్నన్నాయుడు జైలర్ ఆయనతోపాటు వ్యవసాయ క్షేత్రం సిబ్బంది తదితిరులు పాల్గొన్నారు.

ఫుడ్ పాయిజన్ ఘటనకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలి
- కెజిబవి పర్యవేక్షణ గాలికి దవిలేసిన జిసిడిఓని సస్పెండ్ చేయాలి - విద్యార్థి, యువజన, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష కార్యాలయం ముట్టడి, ధర్నా - నాయకులు అరెస్టు, విడుదల

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త

శింగనమల కెజిబివితో ఫుడ్ పాయిజన్‌కు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని, టిడిపి వల్ల పర్యవేక్షణను గాలికి వదిలేసిన జిసిడిఓ రెబెకాని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి యువజన ప్రజా సంఘం ఆధ్వర్యంలో బుధవారం అనంతపురం పట్టణంలో టీవీ టవర్ వద్ద ఉన్న సమగ్ర శిక్ష కార్యాలయాన్ని ముట్టడించారు. నాయకులను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. సొంత పూచీ కత్తుపై విడుదల చేశారు. అదే విధంగా ఇదే సమస్యపై ఏఐఎస్ఎఫ్ నాయకులు మధ్యాహ్నం సమగ్ర శిక్ష కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహంజంచి ఏపిసికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు ఇ.కుళ్లాయి స్వామి, జి.చిరంజీవి, ఏఐఎస్ఎ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ఆలం, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వీరేంద్రప్రసాద్, పిడిఎస్‌యు టౌన్ అధ్యక్షులు బండారు శంకర్, ఎస్సీ, ఎస్టీ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి, మాల మహానాడు టౌన్ అధ్యక్షులు జొల్లు ఓబుల్‌రాజు, ఆర్‌సిసి రాష్ట్ర అధ్యక్షులు శివానంద, విద్యావంతుల ఐక్యవేదిక అధ్యక్షులు వెంకటేష్, అనంత హక్కుల పోరాట సంఘం వ్యయ స్థాపక అధ్యక్షులు సోమర రాహుల్, సీమ విద్యార్థి కో కన్వీనర్ రంగవల్లి మాట్లాడుతూ.. శింగనమల కస్తూర్బా బాలికల విద్యాలయాలలో ఫుడ్ పాయిజన్ జరిగి గత వారం 25 మందికిపైగా అస్వస్థతకు గురి కావడం జరిగిందన్నారు. అదే విధంగా మూడు వారాల క్రితం ఫుడ్ పాయిజన్ జరిగి 80 మందికిపైగా అస్వస్థతకు గురి కావడం జరిగిందన్నారు. వీటిపై జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు జరుగుతున్నప్పటికీ కారకులైన వారిపై చర్యలు తీసుకోవడంలో జిల్లా యంత్రాంగం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి రమణయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉమా మహేష్, సహాయ కార్యదర్శిలు ఆనంద్, వంశీ నాయకులు శశి ఆనంద్, సిద్దు చిన్న తదితర నాయకులు పాల్గొన్నారు. అదే విధంగా ఏఐఎస్ఎ నాయకులు హరీష్, రామాంజి, పిడిఎస్‌యు ఐటిఐ కళాశాల ప్రెసిడెంట్ వడ్డే శివకుమార్, ఆర్సిసి నాయకులు మనిరత్నలు పాల్గొన్నారు.

నిరసన తెలిజేస్తున్న విద్యార్థి సంఘాలు, ఎస్సీ, ఎస్టీ జేఏసి నాయకులు

ఏపిసికి వినతిపత్రం అందజేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

8వ రోజు జనసేన శ్రమదానం
- ఇచ్చిన మాట నిలుపుకున్న జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్
-నాయకులు, జనసైనికులతో కలిసి పాల్గొన్న కాలనీ మహిళలు

అనంతపురం అర్బన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త

జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ స్ఫూర్తితో జనసేన జిల్లా అధ్ యక్షులు, అనంతపురం అర్బన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ టిసి.వరుణ్ ఆధ్వర్యంలో ఎని మిదవ రోజు శ్రమదానం ద్వారా శిథిలమైన రహ దారులకు మరుమ్మతులు చేశారు. నారాయణపురం పంచాయితీలో ఇది వరకు నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జనసేన జిల్లా అధ్యక్షులు వరుణ్ దృష్టికి స్థానిక మహిళలు నారాయణపురం పంచాయితీ గోపాల్‌నగర్ పరిధిలోని రెండు మూడు వార్డులలో కూడా రోడ్డు వేయించాలని విజ్ఞప్తి చేయగా, ఇచ్చిన మా ట ప్రకారం బుధవారం ఆయా వార్డులలో ఎర్రమట్టితో మట్టిరోడ్డు వేయిం చారు. దీంతో నాయకులు, జనసైనికులతోపాటు స్థానిక మహిళలు కూడా శ్రమదానంలో పాల్గొనడం విశే షం. ఈసందర్భంగా స్థానిక మహిళలు మాట్లా డుతూ.. టిసి వరుణ్ ఇచ్చిన మాటప్రకారం రోజుల వ్యవధిలోనే తమ సమ స్యల పరిష్కరించడం అభినం దనీయమని పేర్కొన్నారు. కార్యక్రమం లోన గర అధ్యక్షులు పొదిలి బాబురావు,జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిలు కుమ్మర నాగేంద్ర, నగర ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేషులు, జిల్లా కార్య దర్శిలు సంజీవ రాయుడు, విజయ్‌కుమార్, ముప్పూరి కృష్ణ, నగర కార్యదర్శిలు కొత్తచెరువు విశ్వనాథ్, సంపత్, వెంకటరమణ, ఆకుల అశోక్, వీర మహిళ రూప, నాయకులు రామ్మోహన్, చిరు, పవనిజం రాజు, నజీమ్, హిద్దు, అబ్బాస్, అలీ, తోట రామ్మోహన్, మల్లి, నౌషాద్, తదితరులు పాల్గొన్నారు.

రహదారులకు శ్రమదానం చేస్తున్న జనసేన నాయకులు

.గ్రీన్ అనంతగా తీర్చి దిద్దుదాం
- మాజీ శాసనసభ్యులు అర్బన్ ఇన్‌చార్జ్ వైకుంఠం ప్రభాకర్ చౌదరి - 41వ డివిజన్‌లో పర్యటన

ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా 41వ డివిజన్‌లో పర్యటిస్తున్న ప్రభాకర్‌చౌదరి

అనంతపురం అర్బన్, డిసెంబర్ 28 ప్రభాతవార్త

గ్రీన్ అనంతగా నగరాన్ని తీర్చి దిద్దు దామనిమాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొ న్నరు. బుధవారం 41వ డివిజన్‌లో టిడి పి డివిజన్ అధ్యక్షులు, టిఎన్‌టియుసి రాష్ట్ర అధికార ప్రతినిధి దళవాయి పెద్ద మారెప్ప అధ్యక్షతన నిర్వహించిన ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా ప్రభాకర్‌చౌదరి పర్యటించారు. భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు. ప్రజలతో మమేకమై ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉన్న పెన్షన్లను తొలగించారని, ప్రభుత్వానికి ఇదేం పోయే కాలమో అని పలువురు మహిళలు శాపనార్థాలు పెట్టారు. ఇంటి పట్టాలు ఇప్పించి ఇల్లు కట్టించాలని, రోడ్లు వేయించాలని, చెత్త తొలగించడం లేదని, ప్రజలు సమస్యలను వినిపించారు. సార్ మీరు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఇవి మీరు వేయించిన రోడ్లు అని ఈ ప్రభుత్వం మూడు సంవత్సరాల కాలంలో ఏమి చేసింది లేదని ప్రజలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. ఒక్క ఛాన్స్ అంటూ ఓటు వేయించుకుని ప్రజలలో ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ఇంటిగుత్తతోపాటు కరెంటు బిల్లులు, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచి ప్రభుత్వం ప్రజల నడ్డి విరుస్తోం దన్నారు. ప్రజలంతా ఎక్కడికి వెళ్లినా ఉన్న పెన్షన్లు తొలగించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, ప్రభుత్వం రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ అధ్యక్షులు పెద్ద మారెప్ప, నగర అధ్యక్షులు మారుతి కుమార్‌గౌడ్, నగర మహిళా అధ్యక్షరాలు విజయ శ్రీరెడ్డి, టిడిపి తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్వప్న, అధికార ప్రతినిధి సంగా తేజశ్విని, టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డా. పిఎం లక్ష్మిప్రసాద్, మాజీ డిప్యూటీ మేయర్ సాకే గంపన్న, రాష్ట్ర కార్యదర్శిలు ఆదినారాయణ, దేవళ్ల మురళీ, జిల్లా అధికార ప్రతినిధి సరిపూటి రమణ, నారాయణస్వామి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు డిష్ నాగరాజు,జిల్లా టియన్‌టియుసి అధ్య క్షులు వెంటేష్‌గౌడ్, రాష్ట్ర కురుబ యాదవ సమన్వయ మెంబరు శివబాల, మాజీ కార్పోరేటర్లు జానకీ సరళ, హసీన గుర్రం నాగభూషణ, షణ్ముఖ కూ చిహరి, ముక్తియార్, దలశాయి వెంకటనారాయణ, సిమెంట్ పోలన్న, మారెప్ప, కాకర్ల ఆది, శిరీశాల రాంబాబు, బొమ్మినేని శివ, అజీజ్, జేఎం బాషా, బుజ్జి, ఈడిగ మారుతి గౌడ్, శ్రీనివాస్‌చౌదరి, బోయరాము, రవి చౌదరి, గుజ్జల రవికుమార్, కృష

04ATP28_04ATP28.qxd 28-12-2022 PM 10:55 Page 1

సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు అందించాలి

- సచివాలయాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి - జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్
- దర్శిమల, నేలకోట, ఏలుకుంట గ్రామ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లాకలెక్టర్

ధర్మవరం, డిసెంబర్ 28 ప్రభాతవార్త

సచివాలయాల ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సచివాలయ ఉద్యోగులను ఆదేశించారు. బుధవారం ధర్మవరం మండలం దర్శిమల, నేలకోట, ఏలుకుంట్ల గ్రామ సచివాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సచివాలయాల్లో సిబ్బంది ప్రజలకు అందు బాటులో ఉండాలన్నారు. సచివాలయాలకు వస్తున్న సర్వీసులను మరిన్ని పెంచాలని, సచివాలయంలో అందిస్తున్న సేవల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్దిని చేకూ ర్చాలని, అనర్హులకు ఎవరికీ పథకాలు అందకు ండా చూడాలన్నారు. ఉద్యో గులు బయోమెట్రిక్ అటెండెన్స్ నమోదును పూర్తి స్థాయిలో చేపట్టాలన్నారు. సచివాలయాలకు వస్తున్న ప్రజలకు బాధ్య తగా సమాధానం చెప్పాలన్నారు. ఏపి సేవ సర్వీసెస్ అలాగే, ఈ శ్రమ, హౌసింగ్ కన్సిస్టెంట్ రితమ్స్ సక్రమంగా చేయాలన్నారు. ఆయా సచివాల యాల పరిధిలో స్పందన సర్వీసులను ఎప్పటికప్పుడు ఎలాంటి పెండింగ్ ఉంచకుండా పరిష్క రించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మవరం తహశీల్దారు యోగేశ్వరి, ఎంపిడిఓ, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలను తనిఖీ చేస్తున్న కలెక్టర్ బసంత్‌కుమార్

నాయకుల స్వార్థం పేదలకు శాపం

- సంక్షేమ పథకాల పేరుతో రాష్ట్రం అప్పులపాలు - ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె

అమడగూరు, డిసెంబర్ 28 ప్రభాతవార్త

నాయకుల స్వార్థం పేదలకు శాపంగా మారిందని, సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని జెకెపల్లి పంచాయతీలో బుధవారం హరిపురం, జెకెపల్లి, ఇద్దేవాండ్లపల్లి, కందుకూరిపల్లి, తనకంటివారిపల్లి గ్రామాల్లో బుధవారం నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పల్లె రఘునాథరెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆయనకు గ్రామాల్లో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు, నాయకులు చేతిగానితనం వల్ల సరైన ఆలోచనలు సిద్దాంతాలు పాటించకపోవడం వల్ల రాష్ట్రం అభివృద్ధి పూర్తిగా విఫలమైందని నాయకులు వారి స్వార్థం చూసుకుంటున్నారే తపా ్ర ప్రజల బాగోగులు గురించి ఏ నాయకుడు పట్టించుకున్న పాపానపోలేదన్నారు. ఎన్నికల ముందు రాష్ట్రంలో మద్యం విక్రయాన్ని పూర్తిగా అరికడతామని మాయమాటలు చెప్పి ప్రస్తుతం ఆంధ్ర, కర్నాటక మద్యం ప్రతి గ్రామంలో ఏరులై పారుతోం దన్నారు. చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో చంద్రన్న పెళ్లికానుక, చంద్రన్న క్రిస్మస్ కానుక, సంక్రాంతి కానుక, ఎస్సి, ఎస్టి, బిసి కార్పోరేషన్ సబ్సిడీ లోన్లు, అన్న క్యాంటీన్ల ద్వారా 5 రూపాయలకే భోజనం, చంద్రన్న బీమా కింద మృతి చెందిన వారికి తక్షణం పది లక్షలు అందించే వారని నాడు ఇసుక ధర వెయ్యి నుండి 6 వేలు దాటిందని వీటన్నంటిని తొలగించి రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నియోజ కవర్గంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రజా సమస్యతో కూడిన కరపత్రాలు అందిస్తున్నామన్నారు. నిరుపేదల జీవనం అస్తవ్యస్తంగా మారిందన్నారు. నిత్యావ సరు కుల ధరలు ఆకాశాన్ని అంటు తున్నాయని ప్రస్తుతం ఈ ప్రభుత్వం పాలన అంతం కావాలంటే రాష్ట్రంలోని ప్రజల్లో చైతన్యం తిరుగు బాటు రావాలన్నారు. వైసిపి పాలనతో ప్రతి ఒక్కరు విసిగిపోయారని 2024 ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే ప్రజలు కష్టాలు తీరుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో కన్వీనర్ గోపాలరెడ్డి, ట్రేడింగ్ కమిటీ నియో జకవర్గం అధ్యక్షులు హనుమంతురెడ్డి, రైతుసంఘం అధ్యక్షులు శ్రీనివా సరెడ్డి, ప్రధాన కార్యదర్శి టైలర్ రమణ, టిఎన్‌టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రామాంజులనాయుడు, మార్కెట్‌యార్డుమాజీచైర్మన్ కృష్ణమూర్తి, మాజీ కన్వీనర్ సుబ్బయ్య, పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ భాస్కర్, జిల్లా ఐటిడిపి అధికార ప్రతినిధి రెడ్డప్ప, సీనియర్ నాయకులు కడపల కృష్ణారెడ్డి, రా జారెడ్డి, రమణారెడ్డి, తుమ్మిలరెడ్డి రమేష్‌నాయుడు, కుమార్‌రెడ్డి, గాండ్ల చెన్నప్ప, అంజినప్ప, గోవిందనాయుడు, శంకర్‌నా యుడు, టిఎన్‌టియుసి స్టూడియో మూర్తి, యువ కార్యదర్శి రామాంజులు, చంద్రమోహన్, ఆర్ఎంపి డాక్టర్ రవి, శీన, మధు, ఐటిడిపి అధ్యక్షులు శ్రీనివాసులు, మైనార్టీ నాయకులు బాష, రహంతుల్లా, బాష, తిరుపాల్, జయరాం, లక్ష్మీనారాయణ, కిష్ట, తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

జగనన్న పాలనలో ప్రతిఒక్కరికీ సంక్షేమఫలాలు - మంత్రి ఉషాశ్రీచరణ్

బ్రహ్మసముద్రం డిశంబర్ 28 ప్రభాతవార్త,

జగనన్న పాలనలో ప్రతిఒక్కరికీ సంక్షేమఫలాలు అందుతున్నాయని స్త్రీశిశు సంక్షేమశాకా మంత్రి ఉషాశ్రీచరణ్ అన్నారు,మండలంలోని వేపులపర్తి గ్రామంలో గడపగడపకు వైయస్ఆర్‌సీపి కార్యక్రమంలో పాల్గొన్నా మంత్రి ప్రతి గడపకు తిరిగి ప్రజలకు సంక్షేమఫలాలు అందుతున్న తీరును ప్రజలను అడిగి తెలుసుకొన్నారు.అనంతరం సచివాలయ తనికీ చేసిన మంత్రి అర్హులైన ప్రతిఒక్కరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమపలాలు అందించాలని అన్నారు. గ్రామ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్ళి నాయకులు పరిష్కరించేలా చేస్తానని మంత్రి అన్నారు.అనంతరం బీటీపికి గత నాలుగు నెలలుగా వరదవస్తున్న నేపథ్యంలో వేపులపర్తి నుండి రాయదుర్గంకు వెళ్ళె వేదావతినదిలో రోడ్డు సిథిలావ్యవస్తకు చేరిన రోడ్డుకు మరమ్మత్తులకుగాను 42 లక్షలతో తాత్కాలిక పనుల కు గంగపూజచేసి పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమంలో జడ్‌పిటీసి ప్రభావతి,ఎంపిపి కంభం చంద్రశేకర్‌రెడ్డి,కన్వినర్ బసవరాజు, జిల్లా సహకార బ్యాంక్ డైరెక్టర్ రామాంజినేయులు, రైతునంఘం అధ్యడు గోపాల్‌రెడ్డి,జిల్లా ప్రచార కమిటీ కార్యదర్శి అశోక్‌రెడ్డి,వీరశైవ లింగాయత్ డైరెక్టర్ ప్రసాద్‌రెడ్డి, పాలబండ్ల చంద్రశేకర్,సర్పంచ్‌లు రంగప్ప, ఎంపిటీసిలు భూషప్ప,మాజీ సర్పంచ్ హనుమంత ప్ప, ప్రతాప్‌రెడ్డి .వేపులపర్తి వైసీపి నాయకులు శరణప్ప, మంజునాథ, పూజారి దేవేంద్ర, చంద్రశేకర్, ధనుంజయ, బడప్ప, ప్రసాద్, సర్పంచ్‌లు ఎంపిటీసీలు,సచివాలయ సిబ్బంది, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

వేదావతి నదిలోగంగపూజ చేస్తున్న మంత్రి

రైతు కళ్లలో ఆనందం నింపడానికే ధాన్యం కోనుగోలు కేంద్రం

- ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ కాపు

కనేకల్లు, డిసెంబర్ 28 ప్రభాతవార్త

.రైతులు రాత్రి అనక పగలనక శ్రమించి వరి పంట సాగు చేసుకున్నారు. వరి పంట కోత వేసి వరి ధాన్యం కొనుగోలు చేసుకోవడానికి సిద్ధంగా ఉంచుకున్నా ్రరు. అప్పటిల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో దళారులు, రైతులు పండించిన వరిధాన్యాన్ని తక్కువ తుకాలతో దళారులు మోసం చేసేవారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులు నష్టపోకుండా పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతుల కళ్లలో ఆనందం నింపడానికే ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పా టు చేయించారు. ఈ సందర్భంగా కనేకల్లు మండల వ్యాప్తంగా రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు నిమిత్తం ఉడేగూళంలో ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. వరిధాన్యం కొనుగోలు కేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ముఖ్య అతిథు లుగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. రైతులు సంతోషంగా సుభిక్షంగా ఉండాలన్న లక్ష్యంతో సీయం జగన్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుకు కృషి చేశారన్నారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో దళారుల బెడద లేకుండా ప్రభుత్వం కొనుగోలు చేసుకోవడానికి వరి ధాన్యం కేంద్రాన్ని ఆరంభించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు. వరి ధాన్యం నిల్వ ఉంచుకున్న రైతులందరూ ఉడేగూళం లోనున్న కొనుగోలు కేంద్రానికి వచ్చి విక్రయించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, సివిల్ సప్లయ్ అధికారులు, తహశీల్దార్ సొసైటి బ్యాం కు చైర్మన్ ప్రకాష్‌రెడ్డి, పట్టణ కన్వీనర్ మండల కన్వీనర్ ఫారుక్ వేమన్న, ఎంపిటిసి గోపాల్, ఉమామహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విక్రయానికి వచ్చిన వరిని పరిశీలిస్తున్న కాపు

దేవాలయం నిర్మాణంకు విరాళం

డి.హిరేహాళ్ డిసెంబరు 28 ప్రభాతవార్త

సేవకు మారు పేరు, అన్న దానంకు అన్నదాతగా, విరాళం విధాతగా నిలచి రాయదుర్గం నియోజకవర్గంలో ప్రజల మన్ననలు పొందుతున్న రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప. కులమతాలకు, రాజకీయ పార్టీలకు అతీతుడిగా పేరు తెచ్చుకుంటు వాల్మీకులకే కాదు అన్ని వర్గాల పేదలకు, బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలుస్తు అన్ని సామాజిక వర్గాల్లో మనవాడు బండి అంటూ ముద్ర వేసుకున్న స్నేహశీలి అందరికి అండగా నిలుస్తారన్న మన్ననలు అందుకుంటున్నారు. రాయదుర్గం నియోజకవర్గం లోని పలు గ్రామాలకు చెందిన వారే కాకుండా జిల్లాలోని పలు ప్రాంతాలకు చెందిన ఆయా సామాజిక వర్గాల వారికి దేవాలయాలకు నిర్మాణంకు, పునరుద్దరణకు తోచినంత విరాళం ఇస్తూ ఆశించి వచ్చిన వారికి తోచినంత విరాళం అందించి చిరున వ్వుతో పంపుతారన్న ఖ్యాతి గాంచారు. వివరాల్లోకి వెళ్తే రాయదుర్గం నియోజకవర్గం గుమ్మగట్ట మండలం బి.టి.పి సమీపంలోని మలెల్లి గ్రామంలో ఆ గ్రామస్థులు ఆంజనేయస్వామి దేవాలయం నిర్మాణం చేపట్టారు. ఈ నేపథ్యంలో ఆ దేవాలయ కమిటీ సభ్యులు, పలువురు పెద్దలు బుధవారం విరాళం కోసం ఆయన వద్దకు రావడంతో ఆదేవాల నిర్మాణంకు ఇదుగో తనవంతు సహాయ మంటూ రూ.10100లు అంటూ విరాళం అందించారు. ఆశించి తన వద్దకు వచ్చిన వారిని ఆయన నిరాశ పరచ కుండ తోచినంత విరాళం ఇవ్వవడం, శుభకార్యాలకు వస్తు సామాగ్రి రూపంలో చేయూత నివ్వ డం, నిరుపేదల వివాహంకు కావల సిన మాంగల్య సూత్రాలు, పెళ్ళి దుస్తులు, భోజన సౌకర్యం కల్పించడం లాంటి ఎన్నో మంచి శుభ కార్యాలకు అండగా నిలువడం ఆయకు ఆయనే సాటని నిరూపించు కుంటున్నారు. సంపా దించిన వారు ఖర్చు పెట్టాలన్న గుణం ఉన్నవారిలో నాయకుల బండి క్రిష్టప్ప ఒకరని విరాళం అందుకున్న వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం యువ నాయకుడు హరీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విరాళం ఇస్తున్న వాల్మీకి సంఘం అధ్యక్షులు

ప్రజా సంక్షేమమే జగనన్న లక్ష్యం

- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలగుండ్ల

గోరంట్ల, డిసెంబర్ 28 ప్రభాతవార్త

పాదయాత్రలో ఇచ్చిన ప్రతి హామీ తూచా తప్పకుండా 90 శాతం అమలుచేసిన ఘనత జగనన్నకే దక్కుతుందని ఎమ్మెల్యే మాలగుండ్ల శంకరనారాయణ పేర్కొన్నారు. మండలంలోని పులేరు పంచాయతీలోని పులేరు, మరెడ్డిపల్లి గ్రామాల్లో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గడపగడపకు వెళుతూ ఇప్పటి వరకు లబ్దిదారులకు అందిన సంక్షేమ పథకాలు వివరిస్తూ ముందుకు సాగారు. ఇంకా ఏవైనా సమస్యలు వుంటే తమ దృష్టికి తీసుకరావాలని వాటిని ప్రభుత్వం ద్వారా పరష్కరిస్తామన్నారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యేను సర్పంచు పులేరు ప్రభాకర్‌రావు, ఎంపిటిసి తాహరాబి, వలిసాబ్, ఉపసర్పంచు శ్రీనివాసులు, సురేష్‌రెడ్డిలు గజమాలలు, శాలువాల తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో తిరిగి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇతర సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేయడం సాధ్యమవుతుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రఘునాథగుప్తా, తహశీల్దార్ రంగనాయకులు, సిఐ సుబ్బరాయుడు, ఎంపిపి ప్రమీలమూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనంసప్ప, పట్టణ కన్వీనర్ ధనుంజయరెడ్డి, జిల్లా సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ పాటూరి శంకర్‌రెడ్డి, జెడ్‌పి కో ఆప్షన్ మెంబర్ డాక్టర్ బాష, మండల కో ఆప్షన్ మెంబర్ అబ్దు ల్‌జబ్బార్, అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ఆర్.వెం కటరెడ్డి, సర్పంచు సరోజానా గేనాయక్, నర్సిరెడ్డి, అశ్వర్థరెడ్డి, రంగారెడ్డి, వాసుదేవనాయక్, వైస్ఎంపిపి నాగభూషణంరెడ్డి, ఏపి ఎన్‌జిఒ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి, పెయ్యాల వెంకటశివారెడ్డి, బుల్లెట్ బాబు, శ్రీరాములు, గంగాధర్, ఆంజనేయులు, శ్రీనివాసులు, అతావుల్లా, ఫారుక్, చిట్టా తులసికుమార్, నరసింహారెడ్డి (సమర), రాజేంద్రప్రసాద్, శివశంకర్‌రెడ్డి, మిక్చర్ కృష్ణారెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాలగుండ్ల

విద్యార్థులకు జగనన్న ఉచిత ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

యాడికి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన జగనన్న ఉచిత ట్యాబ్‌లను బుధవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 8వ తరగతి చదువుతున్న 4,59,564 మంది విద్యార్థులకు, 59,176 మంది ఉపాధ్యాయులకు ట్యాబ్‌లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. యాడికి మండల వ్యాప్తంగా 520 మందికి ట్యాబ్‌లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కావునా విద్యార్థులు వీటిని సక్రమంగా వినియోగించుకుంటే భవిష్యత్తులో కంప్యూటర్ పరిజ్ఞానం చాలా సులువుగా అర్థం చేసుకో వచ్చన్నారు. టెక్నాలజీ పరంగా రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి దేశంలోనే ముందంజలో వుండాలన్నది జగనన్న దృఢసంకల్పమని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, బాలరమేష్‌బాబు, బ్రహ్మానం దరెడ్డి, సర్పంచు పండు అనురాధ, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, పాఠశాల చైర్మన్ ఓగేటి రంగనాయకులు, గుంత తిరుపతి, ఎంపిటిసి బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, అవుకు నాగరాజు, గొడ్డుమర్రి రామ్మోహన్, వార్డు మెంబర్లు బాలపెద్దయ్య, శ్రీధర్, చిట్టెంరెడ్డి బాలారెడ్డి, యాడికి రవిబాబు, యంపలాకు బాల రంగయ్య, సాగర్, బాల కృష్ణ, దూద్‌వలి, తలారి నాగేష్, రషీద్, ఎంఇఒ కాశెప్ప, ప్రధానో పాధ్యాయురాలు విజయమ్మ, వైసిపి నాయకులు, కార్య కర్త లు, ఉపాధ్యాయులు, విద్యార్థు లు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు అందచేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గం

- ఇంటి సాధనకై కలిసి కదులుదాం - పేదల పాదయాత్రలో నాయకులు
- మద్దతు పలికిన మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్

అనంతపురం, డిసెంబర్ 28 ప్రభాతవార్త బ్యూరో

సమస్యలు పరిస్కరించబడాలంటే పోరాటాలొక్కటే మార్గమని సిపిఎం ఆధ్వర్యంలో జరుగుతున్న పేదల పాదయాత్రలో నాయకులు పేర్కొన్నారు. ఇళ్లు, ఇంటి స్థలాల సమస్య పరిష్కారం కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర రెండో రోజు పూర్తయింది. బుధవారం ఉదయం పామిడిలో ప్రార ంభమైన ఈ యాత్ర కల్లూరు, గార్లదిన్నె, కొత్తపల్లి మీదుగా రాత్రికి సోములదొడ్డికి చేరుకుంది. నేడు గురువారం ఉదయం అక్కడి నుంచి ప్రారంభమై జిల్లా కలెక్టర్‌కార్యాలయం చేరుకోనుంది, అక్కడ నిరసన చేపట్టనున్నారు. రెండో రోజు పాదయాత్రలో మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, మానవ హక్కుల వేదిక నాయకులు ఎస్ఎం.బాషా పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డా.గేయానంద్ మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని విస్మరిస్తుంటాయని విమర్శించారు. వైసీపీ కూడా అదే రకంగా పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అయితే ఆచరణలో అందరికీ ఇళ్లు నిర్మించి ఇవ్వలేదన్నది ఈ యాత్ర చూస్తే స్పష్టమవుతుందని వివరించారు. ఇళ్లు అనేది సామాన్యుడి హక్కు అని పేర్కొన్నారు. ఈ హక్కును పోరాడి సాధిం చుకోవాల్సిన అవసరముందని సూచించారు. మానవ హక్కుల వేదిక నాయకులు ఎస్ఎం బాషా మాట్లాడుతూ.. భూ సమస్యలపై పోరాటాలు చేసిన చరిత్ర గతంలోనూ ఈ ప్రాంతంలో కమ్యునిస్టు నాయకులకు ఉందని చెప్పారు. జిల్లా కార్యదర్శి రాంభూపాల్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్ సిపి అధికారం చేపట్టిన ప్పటి నుంచి ఇప్పటి వర కు రాష్ట్రంలో పేద ప్రజలకు ఎక్కడ న్యాయం చేకూర్చడం లేదని అధికా రంలో ఉన్నటువంటి వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అర్హులైన పేద ప్రజలకు ఇంటి స్థలాలతోపాటు ఇంటి నిర్మాణం కూడా చేపట్టి ఇవ్వడం జరుగుతుందని హామీలు ఇవ్వడం జరిగింది, అవి మాత్రం ఎక్కడ నెరవేర్చకుండా లబ్దిదారులే ఇళ్లు నిర్మించుకోవాలని అర్హులైన పేద ప్రజలకు మాత్రం ఇంటి స్థలాలు కూడా కేటాయించక పోవడం చాలా సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక ఎస్ఎం బాషా, జిల్లా కమిటీ సభ్యులు నాగరాజు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు, భాస్కర్ మూర్తి, బాల రంగయ్య, సిపిఎం మండల కార్యదర్శి చెన్నారెడ్డి, ఎండి రాముడు, నల్లప్ప, ఓబులేసు, శంకర్, ఇస్మా యిల్, నాగమ్మ, లక్ష్మిదేవి, నాగార్జునరెడ్డి, తిమ్మారెడ్డి, వెంకటరాముడు పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న సిపిఎం పార్టీ నాయకులు

చేనేత కార్మికులకు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పెద్దారెడ్డి

యాడికి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గుత్తి రోడ్డులో వున్న చౌడేశ్వరి కళ్యామండపంలో బుధవారం యాడికి చేనేత క్లస్టర్ చైర్మన్ నీలూరు లక్ష్మయ్య, కార్యదర్శి మామిళ్ల నారాయణస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ చేనేత అభివృద్ధి కార్పోరేషన్ వారు జారీ చేసిన చేనేత పాసుపుస్తకాలను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత ప్రభుత్వం జౌళిశాఖ నూలు పాసుపుస్తకాలను జారీ చేయడం జరిగిందన్నారు. ఈ నూలు పాసుస్తకాల వల్ల కిలో నూలుపై 15 శాతం రాయితీ వస్తుందని, ప్రభుత్వం 6 కిలోల ముడిపట్టు వార్పు సప్పరి ఇస్తుందన్నారు. రాయితీ వల్ల ప్రతి నెల చేనేత కార్మికునికి కొనుగోలుచేస్తే 5 వేల నుండి 6 వేల రూపాయల వరకు రాయితీ వస్తుందన్నారు. ప్రభుత్వం చేనేతల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ఏటా నేతన్న నేస్తం కింద 24 వేల రూపాయలు లబ్దిదారుల బ్యాంకు ఖాతాలో చేరుతోందన్నారు. మండల వ్యాప్తంగా దాదాపు 2500 మంది లబ్దిదా రులు వున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, ఎంపి డిఓ వెంకటేశ్వర్లు, మాజీ జెడ్ఎ ్ టిసి వెంకటరామిరెడ్డి, బాల రమేష్ బాబు, బ్రహ్మానందరె డ్డి, ఉపసర్పంచు కాసా చంద్రమో హన్, పిన్నేపల్లి లక్ష్మయ్య, సంజీవరాయుడు, నాగరా జు, వైసిపి నాయకులు తలారి నాగేష్, పద్మనా భరెడ్డి, రషీద్, ఎంపిటిసిలు నాగరాజు, రామ్మోహన్, చేనేత క్లస్టర్ కమిటీ సభ్యులు ఉడుముల చిన్నసంజీవులు, పామిశెట్టి జయరాములు, దాసరి పెద్దయ్య, బోనాల తిరుపతయ్య, ఉడుముల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

చేనేత పాసుపుస్తకాలు అందచేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

ప్రథమ చికిత్స కేంద్రాల్లో యథేశ్చగా సూదిమందు సెలైన్ బాటిల్ చికిత్స

- ఆర్ఎంపీలకు కాసుల పంట.. రోగులకు ప్రాణసంకటం - నర్సింగ్‌హోమ్‌లను తలపిస్తున్న ఆర్ఎంపీ ప్రథమ చికిత్స కేంద్రాలు - శూన్యంగా మారిన నివారణ చర్యలు

పామిడి, డిసెంబర్ 28 ప్రభాతవార్త

అటు పట్టణం ఇటు రూరల్ ప్రాంతం ప్రథమ చికిత్సకేంద్రాల్లో ప్రభుత్వ నిబందనలకు విరుద్దంగా సూదిమందు, సెలైన్ బాటిల్ చికిత్స యథేశ్చగా జరుగు తోంది. ప్రథమ చికిత్స కేంద్రాల్లో ప్రథమ చికిత్సను మాత్రమే అందించాల్సిన ఆర్ఎంపీలు వైద్యరంగానికి తలమానికమైన ప్రొఫెసర్ల వైద్యానికి ధీటుగా తామేమి తీసిపోమని ప్రగల్భాలు పలుకుతూ నిబందనలను కాలరాసి రోగులకు వైద్యసేవలందిస్తూ వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రథమ చికిత్సకే పరిమితం కావాల్సిన ప్రథమ చికిత్స కేంద్రాల్లో బెడ్స్‌ను నెకొల్పుకున్న ఆర్ఎంపీలు రోగులను అడ్మిట్ చేసుకుని సూదిమందు, సెలైన్ బాటిల్, అన్నిరకాల రోగాలకు వైద్యసేవలను అందిస్తున్నారు. ఫలితంగా ప్రథమ చికిత్స కేంద్రాలు నర్సింగ్ హోమ్‌లను తలపిస్తున్నాయి. కొందరు ఆర్ఎంపీలు ప్రథమ చికిత్స కేంద్రాల్లోనే మందులను ఉంచుకుని రోగులకు వైద్యాన్ని అందించి అందుకనుగుణంగా మందులను వారే ఇస్తూ రూ.వే లను దండుకుంటుండగా మరికొందరు తమ ప్రథమ చికిత్స కేంద్రాల ప్రక్కనే మెడికల్ స్టోర్లను ఏర్పాటు చేసుకుని రోగులకు వైద్యాన్ని అందించటం తిరిగి వారే మెడికల్ స్టోర్లోకి వెళ్ళి మందులను అందిస్తూ డబుల్‌రోల్ పాత్రను పోషిస్తుండటం గమనార్హం. ప్రథమ చికిత్స కేంద్రాల్లో ఏదైనా సంఘటన జరిగినప్పుడు మాత్రమే స్పందిస్తున్న జిల్లా వైద్యాధికారులు తదనంతరం చూసిచూడనట్లు వ్యవహరిస్తుండటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైంది. జిల్లా వైద్యాధికారుల పర్యవేక్షణ కొరవడటం కారణంగా వైద్యంపై సరైన అవగాహణ కూడా లేని కొందరు ఆర్ఎంపీలు రోగాల బారిన పడి వారి వద్దకొచ్చే రోగులకు అధిక మోతాదులో సూదిమందు, సెలైన్ బాటిల్ చికిత్సను అందిస్తూ రూ.వేలకు వేలు ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నట్లు పలువురు వాఖ్యానిస్తున్నారు. వైద్యవృత్తి దైవంతో సమానంగా కాగా కొందరు ఆర్ఎంపీలు తమ వృతి ధర్మాన్ని మరచి ప్రభుత్వ నిబందలకు విరుద్దంగా దనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్న క్రమంలో పట్టణం, రూరల్ ప్రాంతాల్లో ప్రథమ చికిత్స కేంద్రాలు పుట్టగొడుగుల్లా పుట్లుకొస్తుండటం ద్వార మండలంలో మరెక్కడా లేనివిధంగా 20కి పైగా ప్రథమ చికిత్స కేంద్రాలు నడుస్తుండటమే అందుకు నిదర్శనం. గత అక్టోబర్‌లో ఇక్కడి ఓ ప్ర